

# శరతల్పం

పచ్చిపులుసు వెంకటేశ్వర్లు

నీలాల నింగిలో చుక్కలన్నీ సోకు చేసుకుంటున్నాయి

చందమామయ్య సింగారించుకుని, శృంగారపురుషుడై, చుక్క కన్నెల వద్దకు పాదుపేటకు పయనమయాడు.

నెలరాయని వెన్నెల వెలుగులలో ప్రియులు ప్రేయసులను వెతుక్కొంటున్నారు.

కల్పన చంద్రోదయం చూసి బాత్ రూముకు వెళ్ళింది. టబ్‌లో సోప్‌వాటర్

పరిమళాలు వెదజల్లుతున్నాయి. పాల నురుగులాగా టబ్ నిండుకూ నురుగున్నది.

చీరె వదలి, వివస్త్రయై, ఇంగ్లీషు ట్యూనే పాడుకుంటూ టబ్‌లో అరగంటకు పైగా స్నానంచేసింది.

టబ్‌నుండి బయటకు రావడంతోనే రంగి రంగురంగుల టర్కీ టవల్ చుట్టింది.

వయ్యారంగా స్ప్రింగ్ డోర్ తెరుచుకుని రూమ్‌లో కెళ్ళి, అలలలాగా అల్లుకుపోయే నైట్ గౌను ధరించింది కల్పన

టాయ్‌లెట్ టేబుల్ వద్దకు వచ్చి శరీరమంతా పౌడరు పట్టించింది.

మంచి గులాబీ అత్తరు రాసుకుంది

ముఖం ఒక గంట మేకప్‌చేసుకుంది

నీలి ముంగురులను ముడివేయకుండా ఫాన్‌గాలికి వదిలివేసింది.

ముంగురులు గాలికి ఎగురుతుంటే నైట్‌గౌను బార్డరు అలలుగా కదులుతుంటే, ఏదో అప్సర గాలిలో తేలుతూ, భూమిమీదకు వచ్చినట్లుంది.

పడకగది ప్రవేశించింది కల్పన.

ఫారిన్ అత్తర్ల పరిమళంతో రూమ్ అంతా గుబాళించింది.

ఫ్లోరసెంటు దీపాల వెలుగులో 'ఫోబెండ్' చేరింది కల్పన.

'ఏర్‌పోర్టు' ఇంగ్లీషు నవల తీసుకుని కూనిరాగం తీసుకుంటూ చదువుకుంటూంది.

రేడియోగ్రామ్‌లో నుండి "అందం చూడవయా, ఆనందించవయా, అందాల ఆనందం యిదేనయా" పాట మధురంగా వస్తూంది.

చంద్రశేఖర్ అప్పుడే కారు దిగాడు. అతడు పెద్ద బిజినెస్ మాగ్నెట్.

కాస్త తూలుతున్నాడు.

సిగరెట్టు త్రాగుతూ లోనికి వచ్చాడు.

రంగడు కోటందుకున్నాడు.

చంద్రశేఖర్ వెంటనే ఉండి రంగడు అతనికి చేయవలసిన పరిచర్యలన్నీ చేశాడు.

కల్పన, చంద్రశేఖర్ల భోజనాలయిన తర్వాత రంగీ, రంగడు తమ గుడిసెకు బయలుదేరారు.

"రంగీ! సొరగమంటే యిక్కేం దుందంటవా? అమ్మగారు, అయ్యగారికున్న సుకాలు సొరగంలో గుంటయ్యా?" అని తన సందేహం వెళ్ళబుచ్చాడు రంగడు

"ఒరే మామో! యెన్ని సుకాలుంటే యేమి పెయోజనం. ఆ బాబుగారు సూడు బాగ పూటుగా సుక్కేసు కొచ్చాడు. అయమ్మ యెంతందంగు టేమి, యెన్ని బట్టలు తొడిగితేమి. యెన్ని అత్తర్లు రాసుకుంటేమి. సోకు లెన్నుంటేమి సూసి సుకమిచ్చేవోడు సట్టుబండలైనాక!"

"అద్గదీ యిసయం. డబ్బు, దరజా లుంటే యెసనాల పాలుబడడమేగాని,

ఒక ముద్దుమురిపె ముండదు. సూడు రంగీ! నానేనాడైనా సుకేక్కసుకున్నానా? నాకు ఈ సుక్కను సూసుకోడం సాలు.

"మామో! మహా గొప్ప సెప్పినావ్. గుడిసెలో తొంగుండానికి ఒక మంచ మన్నా లేదు. మనం సుకం మండినట్టే ఉంది."

ఇద్దరూ యిల్లు చేరుకున్నారు.

ఇద్దరి మనసుల్లో ఆ మహారాజుల బెడ్ రూము, ఫోమ్‌బెడ్, ఆ బెడ్‌మీద కల్పనాచంద్రశేఖరులు మెదిలారు.

వారి స్థానంలో

కాసేపు కలల్లో విహరించి ఇలను మరచారు.

భోంచేసి, ఆ గుడిసెలో ఆ నేలపైనే పవళించారు.

"రంగీ! నీతో వూసులాడుకుంటూ, పైన పెయ్యేసి, వినున్నా సూ తూ తొంగుంటే సొరగమెందుకే సిలకా!"

"ఓ మామా! నీ చెలిపెపు మాట లింటూ, బులిబుజ్జికాలు పడుతూ పడు కుంటే నాకేటి కావాల మామా!"

అరమరికలు లేని ఆ ప్రేమజీవాలు ఆ గుడిసే స్వర్గంగా భావించుకొని, పరవశించి నిద్రపోయారు.

* * *

ఆకాశానికి చిల్లులుబడ్డాయి.

మేఘాలు సముద్రుణ్ణి పీడించి తెచ్చిన నీటినంతా కుమ్మరిస్తున్నాయి.

కుండపోతగా వర్షం పడుతోంది.

రోడ్లన్నీ జలమయమయాయి.

గుడిసెల నిండా నీళ్ళే.

భగవంతుడు పెద్ద సోషలిస్టు.

పేదోళ్ళ గుడిసెల్లో ఒక విధం. బైట ఒక విధం చేయడు.

బయట ఎట్లుంటదో లోపలా అంతే, అంతా జలమయం.

రంగడు, రంగీ యిక పడుకొనేదేటి?

ప్రపంచానికి వర్షం ఒక వరం.

పేదోళ్ళ జీవనాని కదో శాపం.

వర్షం కురిసే రోజుల్లో పేదోళ్ళకి తిండి ఉండదు, నిద్ర ఉండదు.

తడుస్తూ కాలం గడపాల్సిందే.

ఒక వైపు వర్షం. మరో వైపు చలి.

పూర్తిగా తడిసిన మనుష్యులు.

రంగి, రంగడు ఒకర్నొకరు చేతులు పట్టుకుని చెక్కపెట్టెమీద కూర్చున్నారు.

ఉన్నట్లుండి ఉరుములు. మెరుపులు.

మెరుపుల మిలమిలలో తడిసిన మనుషులు.

పూర్తిగా తడిసి ముద్దయి, ముద్దొచ్చే రంగిని చూశాడు రంగడు.

ఆ అవయవాల పొంగు,

దాచేసుకోలేని ఒంపులు.

ఒళ్ళు సలిపే పలి.

కళ్ళు గిలికే గిలి.

ఇవి అతడిలో కోరికలు రగిల్చాయి.

కోరిక కాల్చేస్తుంది.

అదిమి పట్టుకున్నాడు రంగిని.

రంగి వణికిపోతూంది.

బీభత్సంలో శృంగారం.

గుండెల్లోకి యిముడ్చుకున్నాడు.

"రంగీ! నా సిలకా! గట్టిగా అదుము గోయే. సలి సలిపేత్తుందే."

ప్రకృతి ప్రళయ భయంకర గర్జనలు చేస్తుండినా

అంతా జలమయమైనా

కాల్చుకు తినే యవ్వనం.

వేల్చుకు తినే కోరిక.

గుండెల్లో గుండె కలిపారు! కాని ..

మండే తాపాన్ని వర్షం రెట్టిస్తూంది.

బారెడంత జాగాలేక యవ్వనం విల విల లాడింది.

* * *

అందరికిలాగానే వాళ్ళకూ తెల్లారింది.

రాత్రంతా జాగారమే.

కుతకుతలాడే యవ్వనానికి జాగారమే అయింది జాగాలేక.

ఎన్ని తిప్పలున్నా ముద్దకోసం మారాజుల సేవలు చెయ్యాల్సిందేగదా!

పొద్దున్నే చంద్రశేఖర్ భవనాని కెళ్ళారు.

క్రింద వంటలక్క తన పనుల్లో ఉంది.

కాఫీ కాచి రంగి చేతికిచ్చింది.

రంగి కాఫీ తీసుకుని మేడ మీద కెళ్ళింది.

మేడ గదిలో యింకా లైట్లెలుగు తున్నాయి.

తలుపులు తీసున్నాయి.

నగ్నంగా కల్పనా చంద్రశేఖరులు.

ఒకరికాళ్ళపై మరొకరికాలు వేసుకుని "ఫోంబెడ్"పై నిద్రపోతున్నారు.

చూడకూడదనుకునే చూసింది రంగి.

చిమ్మడానికి చీపురు తెచ్చిన రంగడూ అలాగే చూచాడు.

రాత్రి... .. కాళరాత్రి.

తామిద్దరూ పడిన యాతన.

భార్యాభర్తలలో కలిగే అతి సహజాతి సహజమైన కోరిక.

చలిలో, గాలిలో, వానలో సెలయేసే కోరిక.

తీర్చుకునేందుకు దోవలేని దౌర్భాగ్యపు బ్రతుకులు మనవి.

కోరిక కాలుస్తూ ము జాగరణచేస్తే, కోరిక తీర్చుకుంటూ మైమరచి నిద్రపోయే ఆ జంట.

ఏమి భోగమది!

ఏమి సుఖమది!

ఆ సుఖాల కౌగిలిలో వాళ్ల పెట్టి పుట్టిన మారాజు లయారు.

తాము ఆశలు తీరని అధోగతిలో నికృష్టమానవు లయారు.

ఒక్క పర్యాయం రంగీ రంగడికి తమ జీవితాలపై అసహ్యమేసింది.

కాఫీ అక్కడేపెట్టి తిరిగి చూసింది.

రంగడు .... ఇద్దరి కళ్లూ కలసి కున్నాయి. రాత్రి జరిగిన దీనగాథను చెప్పుకున్నాయి.

తమ నిస్సహాయతకు ఒకరిపై ఒకరికి జాలి—కనులలో కులికింది.

తమ యజమానులను బంధించిన ఆ ఫోంబెడ్.

ఆ జంటను తన ఒడిలో సేద దీరుస్తున్న ఆ ఫోంబెడ్.

తీయటి అనుభవానికి ఆలంబనమైన ఆ ఫోంబెడ్.

వారి మనస్సుల్లో చెరగని ముద్ర వేసింది.

రోజంతా ఇద్దరూ యింటిపని చేస్తున్నారు కాని వారి మనసులను ఆ ఫోంబెడ్ తొలిచేస్తున్నది.

ఆ అనుభవం తమలాంటి వాళ్ల కోరవచ్చునా!

అసలు ఊహలలోకైనా రానివ్వ వచ్చునా!

వద్దంటే వినదీ మనసు.

ఊరిస్తూ, ఊహల్లో తేలిస్తూంది ఈ మనసు.

కనులు తెరిచినా, మూసినా ఫోంబెడ్ కనుపిస్తూంది.

* * *

శేఖర్, కల్పనలు సినిమాకు వెళ్లతూ, రంగీరంగణ్ణి యింట్లో ఉంచిపోయారు.

రంగి బాత్‌రూమ్‌లో కెళ్ళి గోరు వెచ్చని నీటిలో గులాబీ అత్తరు కలుపు కుని తలార స్నానం చేసింది,

పియర్సు సోపుతో ఒళ్ల రుద్దుకుంది.

వయ్యారాలు పోతూ టర్కీ టవలు అందుకుంది.

అందిచ్చిన రంగణ్ణిచూసి "నచ్చినోడా! సిగ్గు సెరంలేదట్రా. ఆ వంతున తోసుక రావడమేనా?"

"ఓశోశి! రానమ్మగోర్కి కోప మొచ్చిందే. ఈ సీళ్ళోసుకోడం, అత్తర్లు రాసుకోడం, వగలుపోడం, ఎవడి కోసమే. నాకోసం కాదటే సిలకా! రా యెల్లుదాం" అంటూ ఆ వంతున వాటేసుకుని, మోసుకుంటూ ఫోంబెడ్ మిదకు తెచ్చి పడేశాడు.

ఆ బెడ్ జంపిచ్చి రంగిని ఎగరేసింది.

ఆ ఎగుర్లకు ఎత్తులు ఎగిరాయి.

పుంగుదు లెగిరాయి.

ఒంపులన్నీ ఎగిరి రంగణ్ణి కవ్వించాయి.

"రాంబాణమైనావు గదే నా రాంసిలకా! నిన్ను.... నిన్ను.... సూసుకో నా రంగా నా నేటి సేత్తానో సూడు. నా కౌగిలిలో నిన్ను నలిపి, నలిపి, పిసికను సేత్తాను. నా వొయారి రంగి! నా పంచొన్నెల రాంసిలకా" అంటూ కౌగిట్లో బంధించి, ముద్దుల్లో ముంచెత్తి పోస్తున్నాడు.

వారి సరిగమలకు పదనిసలు పలుకు తుంది ఫోంబెడ్.

ఇంతలో తలుపు తెరిచిన శబ్దమైంది.

"రంగా!" అన్న గర్జన వినిపించింది.

ఇద్దరూ అదిరిపడి లేచారు.

చీరె కోసం పరుగులు తీసింది రంగి.

"ఒరే, తిన్నయింటి వాసాలు లెక్క పెట్టే కుక్కలురా మీరు. బరితెగించి నా బెడ్ మీదనే సరసాలు సాగించేందుకు ఎన్ని గుండెలురా మీకు. రాస్కెల్" అంటూ రంగణ్ణి ఎడాపెడా వాయించాడు శేఖర్.

రంగడి కల చెదిరింది,

కలవరపడ్డాడు.

కలిత నిదురలో కలవరిస్తున్నాడు.

"బాబుగారూ! మా తప్పు కాయండి బాబూ! బుద్ధి గడ్డితినింది. కొట్టకండి బాబూ!" అని కలవరిస్తున్నాడు.

"ఓరే మామా! ఏంట్రా అది. కలవరిత్తున్నావు. లెగురా. లెగు" అని కుదిపి లేపింది రంగి.

"ఏటి లేదు లెహె. నన్ను పండుకోనియ్యి"

"ఏట్రా! కలగాని వచ్చిదేంట్రా. నాతో సెప్పలేవూ ఏటి కలొచ్చిందో."

"సెప్పకేమే. సిగ్గేత్తది. అందుకే నాను సెప్పలేను. పగటిపూట సత్తెం గానివన్నీ రాత్తిరిపూట కల్లో కొత్తాయి. కలంటే కల్లకదంటే ఎర్రిమెగమా!"

"సెప్పు మామా! నాతో సెప్పడానికి సిగ్గెందుకు. జరగనవి గందా, అయ్యే తీపుగుంటయ్యి. ఆ తీపి కలల్ని తియ్యగా సెప్పు మామా".

తన కల సవిస్తరంగా చెప్పినాడు.

ఇద్దరూ పకపక నవ్వుకున్నారు.

ఆ పకపకల్లో మరలా ఫోంబెడ్డు చోటు చేసుకుని కవ్వించింది.

* * *

రంగి రంగడు పనిఉన్నా, లేకున్నా వీలుదొరికినప్పుడల్లా ఆ ఫోంబెడ్ను చూడందే ఉండలేరు. పని కల్పించుకుని మేడమీదకు వచ్చి, ఓరకంటితో ఆ బెడ్ను ఒకసారి చూచి వెళ్లుతారు.

ఆ బెడ్పై రంగడి కౌగిలిలో కరిగి పోవాలని అనిపిస్తుంది రంగికి.

తన కండలు తిరిగిన చేతులతో రంగిని ఎత్తుకుని, ఆ బెడ్పై వేసి కసుక్కున ముద్దుపెట్టుకోవాలని అనిపిస్తుంది రంగడికి.

అది తీరని కోరికని యిద్దరికీ తెలుసు.

కాని వెధవ మనసు ఊహించడం మానదుకదా!

"మనసులేని దేవుడూ

మనిషి కెందుకో మనసిచ్చాడు"

ఒకరోజు చంద్రశేఖర్ బిజినెస్ పనిమీద బొంబాయి వెళ్లాడు ఇక నాలుగురోజుల వరకూ రాడు.

రాత్రుళ్లు రంగణ్ణి తమ యింటివద్దే పడుకోమన్నాడు.

రంగి ప్రాణం విలవిలలాడింది.

రంగిని పడుకోమని చెప్పనందుకు శపించింది.

ర్రాతి పని ముగించుకుని వెళ్ళలేక, వెళ్ళలేక వెనక్కి తిరిగి దీనంగా చూస్తూ చూస్తూ వెళ్ళింది.

రంగడు బేలగా వెళ్ళే రంగిని చూస్తూ అలాగే నిలబడ్డాడు.

ఇంతలో అమ్మగారి పిలుపు విని పించింది.

గబగబా మేడమెట్లెక్కి అమ్మగారి దగ్గరకు వెళ్ళాడు.

కల్పన నైట్‌గౌను తొడుక్కొని బెడ్‌మీద కూర్చొని, క్రింద ఒక కాలు పెట్టుకుని పడుకొని ఉంది.

అర్ధనగ్నంగా ఉన్నాయి కాళ్లు.

"ఏంటమ్మగారూ! పిల్చినారా?" అంటూ తలొంచుకొని నిలుచున్నాడు రంగడు.

"అవున్రా! నాకిప్పుడు కాఫీ కావాలి. ఫ్లాస్కులో కాఫీ పోయించుకుని, రెండు కప్పులు పట్రా బజారు కెళ్లి."

ఫ్లాస్కు, పైకం తీసుకుని పరుగులు తీశాడు బజారుకు.

మనసులో ఉన్నట్లుండి సందేహ మొచ్చింది.

రెండు కప్పులు ఎవరికబ్బా?

కాఫీ పట్టుకొచ్చి, కప్పులో పోసి, అమ్మగారి కిచ్చాడు.

కల్పన కాఫీ సగం త్రాగింది.

"ఒరే రంగా! ఇలా రారా! ఇలా కూర్చొని ఈ కాఫీ త్రాగు."

"అమ్మగోరూ? అమ్మ .... గోరూ. నా....నా....నాకొద్దులెండి."

"తాగమంటుంటే" అంటూ కొంచెం గద్దించింది.

కప్పు చేతికి తీసుకున్నాడు. చేతులు చేతులతోటి కప్పు వణికిపోతున్నాయి.

"ఇలా బెడ్‌మీద కూర్చొని త్రాగరా" అంటూ చెయ్యి పట్టుకుంది.

"అమ్మగారూ? తప్పమ్మగారూ! కింద కూకుంటానులే అమ్మగోరూ?" అంటూ క్రింద కూలబడ్డాడు.

"ఒరే రంగా! అలా భయపడ్తా వేమిరా? నువ్వు పదే పదే ఈ బెడ్‌ను చూస్తుండడం నేను కనిపెట్టానురా. ఈ బెడ్ నాకు సుఖమిస్తుందని అనుకుంటు న్నావా? లేదురా, మేము అస్థిపరులమే గాని సుఖవంతులం కాదురా! అయన త్రాగివచ్చి ఎన్ని రాత్రులు వృధాగా గడిపేదో నీకు తెలుసా–ఈ బెడ్ సుఖ మిచ్చి జోకొట్టదురా! తొలిచే కోరికను బుజ్జగించి నిద్రపుచ్చుతుందిరా! రారా ఒక పర్యాయం నా కాలే గుండెలను నీ బలమైన చేతుల్లో బిగించి చల్లబరచరా" అంటూ రంగణ్ణి చేతులతో లేవనెత్తి బెడ్‌మీద పడుకోబెట్టి వాడి నోటిలో కప్పు పెట్టింది.

వాడిపై వాలిపోయింది.

ఆ బెడ్‌పై పడుకోవాలనే తన చిరకాల వాంఛ. అది ఈ రోజు.... యిలా ....

బెడ్ రంగణ్ణి అదుముకుంటుంది.

పైన రంభను తలదన్నే సుందరి.

ఆ కల్పన కౌగిలిలో తలపులు మాయమయినాయి.



వాడు మగవాడు....మహర్షి కాదు....
మామూలు మనిషి.

వనిత తనంత తా వలచి వచ్చిన వద్దనే మగాడు కాదేమో!

సన్నివేశం అలాంటిది మరి.

సవాలును మగతనం అందుకుంది.

తన బాహువుల్లో కల్పనను బంధించేశాడు.

తన మగతనపు స్థాయిని ఫోంబెడ్ తెలిపింది.

ధనిక, పేద భేదాలను మాయం చేసేది ఆ మాయదారి కోరికేనేమో!

తీరిన కోరికతో తీరికగా నిద్ర పోయింది కల్పన.

రంగడు కోరినది ఈ సుఖమా?

వాడి కోరిక, రంగితో ....

కాని తన బోంబెడ్ కోరిక యిలా తీరింది.

ఇది తీరీ తీరని కోరికేమో!

తెల్లవారు ఝాముకు క్రిందకు వెళ్లాడు రంగడు.

* * *

తెల్లవారింది.

తెల తెలబోతూ తెల్లవారింది.

రంగడు తెల్లవారినప్పటినుంచీ అదో మాదిరిగున్నాడు.

రంగి వచ్చింది. తలెత్తి దాన్ని చూడలేకపోయాడు.

తాను ప్రక్కన లేకపోయినందువల్ల బెంగపడిపోయాడేమోనని రంగి అనుకుంది.

"ఏటి మామో! సీకేసిన మామిడి ముట్టెలాగున్నావు. రాతిరంతా నిద్దర పోలేదేటి? నువ్వేటి నాను కూడా పోలేదు. నువ్వు లేకుండా నాకు నిద్దరెట్ట గొత్తది మామా!"

"అంతేనే రంగీ! నువ్వు లేకుండా నాకు మాత్తరం నిద్దరెట్టగొత్తదే".

"ఇక రెండ్రోజులే. ఓపికపట్టు మామా!"

"అట్లాగేలేయే" అంటూ, ఎవరూ చూడకుండా ముద్దెట్టుకున్నాడు.

రంగి ఆ ఒక్క ముద్దుకే పరవశించి పోయింది.

"నా మామ నన్నిడిసి ఒక్కచనం ఉండలేడు".

ఆ నమ్మకం ఆడదాని కెంతతృప్తిని, ఆనందాన్ని యిస్తుంది!

ఈ రెండు రోజులూ రంగడికి ముళ్ళ మీద ఉన్నట్లుంది-బలవంతపు మాపు స్నానంలాగుంది.

అది అవినీతి, అధర్మం అని తెలుసు.

కాని ఆపద్ధర్మ. బానిస ధర్మం ....

సూదంటురాయిలా లాగే ఆకర్షణ.

ఆ ఆకర్షణముందు కాలమున్నదీ, కర్మమున్నదీ, లోక మున్నదని తెలుసు కోనీదు.

కల్పనకు ఈ మూడు రాత్రులే మధురమైన రాత్రులు.

మొదటి రాత్రే తాగి గదిలో కొచ్చిన మగవాణ్ణి ఏమనాలి!

వ్యసనాలపుట్ట అయిన మగవితో తన వైవాహిక జీవితమంతా అసంతృప్తిగానే గడిచిపోయింది.

కోరిక తీరక మోడువారిపోతున్న ఈ జీవితంలో ఈ మూడు రోజులూ వసంతపు జల్లులు కురిపించాడు.

ఈ జీవితానికీ అనుభవం చాలు.

అనిర్వచనీయమైన తృప్తితో పరవశించి పోతూంది కల్పన.

* * *

మూడవనాడు సాయంత్రం.

మహిళాకార్యక్ర ముందని కల్పన వెళ్ళిపోయింది.

దూరాన తోటపని చేస్తున్నాడు రంగడు.

ఇంటిలో రంగి తప్ప ఎవ్వరూ లేరు.

దానికి ఓ కోరిక కలిగింది.

మేడ పైకి వెళ్ళింది.

బెడ్ రూములోకి వెళ్ళి బెడ్ ను చూసింది.

ఒక పర్యాయం దానిమీద పడుకుంటే!

'ఎవ్వరూ లేరుగా ఫరవాలేదులే' అనుకుని ఆ బెడ్ పై కూర్చుంది.

ఆ కా స్త స్పర్శకే పరవశించింది.

స్ప్రింగుయాక్షన్ కు ఎగిరెగిరిపడింది.

ఆ ఎగుర్లతో వంపులు ఎగిరేయి. వక్షోజాలు ఎగిరాయి.

మెల్లగా పడుకుంది.

'అబ్బా! ఎంత మెత్తగా ఉందీపడక!'

'ఈపడకమీద మామతో ఒక్కసారి . '

ఇలా అనుకుంటూ తన్ను తాను మరచిపోయింది మనస్సుహాలోకి వచ్చి ఎదురుగా చూస్తే . అయ్యగారు కన్నార్పకుండా తన పైపే చూస్తున్నాడు.

ఎప్పుడు వచ్చాడు? ఎలా వచ్చాడు?

తడబడిపోయింది. కంగరబిందర లాడింది.

గుండెలదిరాయి.

గుండెలతోటి శరీరమంతా వణుకు పుట్టింది.

బిత్తర చూపులతో, తత్తరతో లేవబోయింది.

"రంగీ! లేవద్దు. అలాగే పడుకో" అంటూ పైకొస్తున్నాడు చంద్రశేఖర్.

లేడిమిదకు పులి వస్తున్నట్లుగా ఉంది.

ఆ కళ్ళలో కాంక్ష కొట్టొచ్చినట్లుగా ఉంది

పెదిమలు బుగ్గలను ముద్దెట్టుకో బోతున్నాయి.

రంగి పెదిమ లదురుతున్నాయి.

"వాబు ...గోరూ! మి . . . మీ కిది నాయంకాదు"

"న్యాయంకాదూ! మా బెడ్ పైన నీవు పడుకోడం న్యాయమేనా?"

అదిరే పెదిమలను తన పెదిమలతో మూసివేయబోయాడు.

స్ప్రయన లేచింది రంగి. దాని ఊపుకు శేఖర్ బెడ్ మీద పడ్డాడు.

అతడ్ని నెట్టేసి ఉరుకుంది.

ఎగసే గుండెలతో, ఎంత పిలుపు వచ్చినా ఆగకుండా తోటలోకి పరుగు తీసింది

రంగణ్ణి కేకేసింది.

"ఓర మామా! రారా పోదాం" అన్నది

రంగడు చెమట తుడుచుకుంటూ వచ్చాడు

"మామా! మన కిక ఈ కొలువొద్దు. యెక్కడైనా కూలి, నాలి సేసుక బతుకుదాం."

"అట్టాగే నే గోంవెల్లని పేరెగావి అన్నీ పాడుబుద్దులేనే"

"నీకేటి తెలిసింది మామా?"

"మరి నువ్వెందుకే అట్టాగన్నవు?"

"యేటి లేదులే మామా! ఎల్లి పోదాం రా"

"పద పద. రేపటినుంచి యిక మనం ఈ మేడ సాయలకు కూడా రావొద్దు"

"మా మామ మంచి మామ"

ఇప్పుడు వారిద్దరి మనసుల్లో ఆ పోంచెవ్ ఒక కలతల్పం, ఒక ముళ్ళ పాన్పు.